విశాలాంధ్ర — దిన పత్రిక 16 పైసలు
ఏజెంటుద్వారా/పోస్టుద్వారా
నెలకు రు 4-88 రు 5-20
3 నెలలకు 14-60 15-60
6 నెలలకు 29-20 31-20
సంవత్సరమునకు 58-40 62-40
ఆదివారం సంచిక 18 పైసలు

VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd No H/V1/4

విశాలాంధ్ర

704376

సంపుటి 23 సంచిక 341 | విజయవాడ 11-3-74 సోమవారం | 4 పేజీలు 16 పైసలు

ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కమిటీ ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, మార్చి 10

ఢిల్లీలోని పలు అంశాలపై ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కమిటీ నేడు ఢిల్లీ చేరుకుంది.

రాజధానిలోని ఎట్టలాభివృద్ధి పథకాలను పరిశీలించడానికి వచ్చిన ఈ కమిటీ సభ్యులు ఢిల్లీ అభివృద్ధి అధికార సంస్థతోనూ న్యూఢిల్లీ మున్సిపల్ కమిటీతోనూ ఎట్టణాభివృద్ధి కార్పొరేషన్‌తోనూ చర్చలు జరుపుతారు.

ప్రపంచ శాంతి, సుస్థిరతలే భారత-సోవియట్ స్నేహలక్ష్యం

కర్ణాటక ఇస్కస్‌సభలో సోవియట్ రాయబారి ఉద్ఘాటన

హుబ్లి, మార్చి 10

ప్రపంచ శాంతి భద్రతల సంరక్షణే భారత, సోవియట్ మైత్రి ఏకైక లక్ష్యమని న్యూఢిల్లీలోని సోవియట్ రాయబారి మాల్త్సెవ్ నేడిక్కడ అన్నారు

ఉభయదేశాల స్నేహ పటిష్టతపట్ల సోవియట్ ప్రభుత్వమూ ప్రజలు అత్యంత ఆసక్తి కనబరుస్తున్నారని ఆయన అన్నారు

కర్ణాటకలో ఇస్కస్ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా ఉద్ఘాటించారు

సోవియట్ ప్రభుత్వమూ ప్రజలూ భారత అభివృద్ధిని ప్రసారంగా ఆకాంక్షిస్తున్నారన్నారు

సోవియట్, భారత ప్రజలు తమ మైత్రీ సంబంధాలను పెంపొందించుకోడానికి వ్యక్తం చేస్తున్న అనాసక్తిపట్ల ఆయన హర్షం తెలిపారు.

ప్రస్తుతం యుద్ధరాహిత్యం బలంగా అంటి పెట్టుకున్న శక్తులు చాలా ప్రపంచంలో పున్నాయి.

ఒక దేశానికి వ్యతిరేకంగా మరో దేశంలో జరుగుతున్న విధ్వంసపూరిత ప్రచారాన్ని అంతం చేయాలి. శత్రుత్వపూరిత ప్రచారం దేశాలమధ్య సహకార, సౌహార్ద్య భావ వాతావరణ సృష్టికి ప్రతిబంధకంగా నిలుస్తున్నదని ఆయన హెచ్చరించారు.

శాంతి వాతావరణాన్ని కలుషితం చేస్తున్న అమెరికా చర్యలు

దిగో గార్షియా దీవిలో అమెరికా సాయుధ బలగాలను ఏర్పాటు చేయడమన్న [illegible] పైనిక స్థావరాలను ప్రస్తావిస్తూ "ఆప్రాంతంలో శాంతి వాతావరణాన్ని కలుషితం చేయడానికి ప్రయత్నిస్తున్న కొన్ని వర్గాలు పట్ల ప్రపంచ ప్రజలంతా అప్రమత్తమైన వ్యతిరేక వైఖరి ప్రదర్శించాలని ఆయన పిలుపు ఇచ్చారు

సోవియట్ రాయబారి రష్యన్ భాషలో ప్రసంగించారు

తమ దేశం చేసిన ఆసియా సమిష్టి భద్రతా వ్యవస్థ ప్రతిపాదనను భారతదేశం లోని రాజకీయ వర్గాలు ప్రజలు అలాగే ఆసియాలోని యితర దేశాల రాజకీయవర్గాలు ప్రజలుకూడా వర్తైన పంథాలో అవగాహన చేసుకుంటున్నారని అన్నారు.

భారత సోవియట్ సంబంధాల పటిష్టతకు ఇస్కస్ విశేష కృషి చేసిందని ప్రశంసించారు

జమ్ము-కాశ్మీర్‌లో వేర్పాటు ప్రచారం తిరిగి ప్రారంభం

(మా ప్రత్యేక విలేకరి)

జమ్ము, మార్చి 10

జమ్ము-కాశ్మీర్ రాష్ట్రంనుంచి జమ్మును విడదీయాలనే ప్రభావాన్ని అభివృద్ధి విరోధక సమతత్వశక్తులు తిరిగి ప్రారంభించాయి

జమ్మును ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ ఉభయ ప్రాంతాలలో అనేక పోస్టర్లు, పుస్తకాలు ప్రచురించబడ్డాయి.

వేర్పాటు వాదులకు సి ఐ ఎ చురుకుగా సహాయాన్ని అందజేస్తూందని స్థానిక పత్రికలు పేర్కొన్నాయి అమెరికా సమాచార కార్యాలయానికి చెందిన ఇద్దరు అధికారులు ఇటీవల జమ్మును సందర్శించి వేర్పాటు ఉద్యమ నాయకులను కలుసుకున్నారు. ఢిల్లీ నుంచి వెలువడే ఒక ఆంగ్ల దినపత్రిక విలేకరి ఈసమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలుస్తున్నది ఈ ఇద్దరు అమెరికా అధికారులలో ఒకరు రెండవ కార్యదర్శి స్థాయి గలవారని చెప్పబడుతోంది

ఈ ఇద్దరు అమెరికా అధికారుల సర్వజన అనంతరం రాష్ట్రాన్ని తక్షణమే విభజించాలని కోరే అనేక పోస్టర్లు కరపత్రాలు వెలువడ్డాయి వేర్పాటును కోరుతూ ఒక పుస్తకం కూడా ప్రచురింపబడింది ఈ పుస్తకరచయిత పేరు జగదీశ్వర్మ జమ్మును విభజనద్వారా మాత్రమే జమ్ము అభివృద్ధి చెందగలదని ఆ రచయిత ఆ పుస్తకంలో పేర్కొన్నారు

రాష్ట్రాన్ని విభజించాలనే భావనకు మతతత్వశక్తులు కూడా తోడ్పాటును ప్రకటించాయి ఈ మతతత్వ సంస్థలకు సి ఐ ఎ విడుదల అందజేస్తున్న విషయం పాఠకులకు తెలిసిందే.

వేర్పాటువాదులపై రాష్ట్ర ప్రభుత్వం యింతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు

2½ లక్షలమందికి ఉపాధి కల్పన

న్యూఢిల్లీ, మార్చి 10

విద్యావంతులైన నిరుద్యోగులకు గత సంవత్సరం ప్రారంభించిన 5 లక్షల ఉద్యోగాల పథకంక్రింద యింతవరకు 2½ లక్షలమందికి పైగా ఉద్యోగాలు లభించాయి

ప్రణాళిక సంఘంనుండి తెలిసిన సమాచారం ప్రకారం రాష్ట్రాలలో 2 53,196 మందికి, కేంద్రపాలిత ప్రాంతాలలో 4 053 మందికి ఈ పథకంక్రింద ఉద్యోగాలు లభించాయి. [illegible] మరో 1 100 మందికి ఉద్యోగాలు లభించాయి

మొత్తంగా చూస్తే 2 58 314 మందికి ఉద్యోగాలు లభించాయి

1973 డిసెంబర్‌నుండి ఫిబ్రవరి 1974 వరకు రాష్ట్రాల వారీగా ఈ క్రిందివిధంగా ఉద్యోగాలు లభించినవారి సంఖ్య వుంది

ఉత్తరప్రదేశ్‌లో అత్యధిక సంఖ్య 42 466 కాగా ఆ తదనంతర స్థానాలు బెంగాల్లో 33 640 మందికి ఉద్యోగాలు లభించాయి

మహారాష్ట్రలో 26 వేల ఆంధ్రప్రదేశ్‌లో 1ం 893 అస్సాం 202 బీహార్ 21 వేలు, గుజరాత్ 9 వేలు హరియానా 8 వేలు, హిమాచల్‌ప్రదేశ్ 633 జమ్ము - కాశ్మీర్ 5 182, కర్ణాటక ం 171 కేరళ 18 99ం, మధ్యప్రదేశ్ 10,086 మణిపూర్ 1 014 మేఘాలయ 418, నాగాలాండ్ 632 ఒరిస్సా 9 529 పంజాబ్ 15 వేలు రాజస్థాన్ 14 280 తమిళనాడు 14 640 త్రిపుర 1428 మందికి ఉద్యోగాలు లభించాయి

కేంద్రపాలిత ప్రాంతాలలో ఢిల్లీలో 1 943 గోవా దామన్ దయ్యాలో 1,074 మందికి ఉద్యోగాలు లభించాయి

ఈ పథకం నిర్వహణకు ఎవిధ రాష్ట్రాలకు మొత్తం 81 61 కోట్లు కేటాయించడ్డాయి అయితే ఇంతవరకు దాదాపు 4 వంతు రు 20 కోట్లు మాత్రమే వ్యయమయ్యాయి

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధికల్పనకు ప్రత్యేక పథకాలు అమలుపరచబడ్డాయి. కరువుసహాయకార్యక్రమాలక్రింద గ్రామీణ పట్టణ ప్రాంతాలలో ఈ పథకాలు అమలు జరిగాయి వీటివలన 197 వేలమందికి 8 కోట్ల 10 లక్షల వరిదినాలు ఉపాధి కల్పించబడింది

1973 74 ఈ పథకాలకు మొత్తం రు 230 82 కోట్లు కేటాయించబడగా ఇంతవరకు విడుదల పెట్టబడింది రు 10ం 28 కోట్లు మాత్రమేనని ఆ సమాచారాన్నిబట్టి తెలిసింది

మొజాంబిక్‌లో బాంబు విస్ఫోటనం

బెర్లిన్ (మొజాంబిక్), మార్చి 10

పోర్చుగీస్ వలస పాలకులు ఏటా మొజాంబిక్‌కు చెందిన అక్షరాస్యులు అక్షరాస్యులను దక్షిణాఫ్రికా గని యజమానులకు బానిసల్లాగా అమ్మివేస్తున్నారు

ఈ పేరుకు ఇటీవల దక్షిణాఫ్రికా గని యజమానులు పోర్చుగీస్ వలస పాలకులతో ఒప్పందంలోనూ కుదుర్చుకున్నారట

మొజాంబిక్‌నుంచి దిగుమతి అవుతున్న బొగ్గుకు ఆఫ్రికా వ్యక్తికి దక్షిణాఫ్రికా గని యజమానులు మొజాంబిక్ వలస పాలకులకు [illegible] అందులో సగం మొత్తం [illegible] ఆ పథకాలు ముడుతున్నాయి మిగతా సగం మొత్తాన్ని అధికార్లే దిగమింగుతున్నారు.

బంగ్లాదేశ్‌కు గుర్తింపు

అరబ్ ఎమిరేట్స్ నిర్ణయం

అబూదాబీ, మార్చి 10

బంగ్లాదేశ్‌ను యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ గుర్తించిందని నేడిక్కడ వెలువడిన అధికార ప్రకటనలో తెలియచేశారు

నిర్ణయాన్ని బంగ్లాదేశ్‌కు పంపించడం జరిగిందని టాస్ వార్తాసంస్థ తెలిపింది

జూనియర్ డాక్టర్ల సమస్యలపై చర్చలు

హైదరాబాద్, మార్చి 10

సమ్మె చేస్తున్న జూనియర్ డాక్టర్ల ప్రతినిధులు ప్రభుత్వ సీనియర్ అధికారులు నేడు డాక్టర్ల సమస్యలపై జరిపిన చర్చలు అసంపూర్తిగా ముగిశాయి

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు చొరవపై చర్చలు జరిగాయి

సమ్మెను విరమించేందుకు ప్రభుత్వం తరపున ఎటువంటి నిర్దిష్ట ప్రతిపాదనలను సమావేశంలో చేయలేదని జూనియర్ డాక్టర్ల ప్రతినిధి తెలిపారు అందువల్ల చేసరకుగా సమ్మె విరమించే సమస్యేలేదని ఆయన అన్నారు

తిరిగి మంగళవారం ప్రభుత్వ అధికారులతో డాక్టర్ల ప్రతినిధివర్గం చర్చలు జరుపుతుంది

యూనివర్శిటీలో విద్యార్థి ప్రాతినిధ్యం

విశాఖ సెమినార్‌లో చర్చ

విశాఖపట్నం, మార్చి 10

యూనివర్శిటీ సంస్థలలో విద్యార్థుల ప్రాతినిధ్యం సమస్యపై శుక్రవారంనాడు ఇక్కడ జరిగిన సెమినార్‌లో చర్చించారు.

సెమినార్‌కు యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ యల్ బుల్లయ్య అధ్యక్షతవహించారు

యూనివర్శిటీ సెనెట్‌లో 25 శాతం ప్రాతినిధ్యం విద్యార్థులకు కల్పించాలనే ఏకాభిప్రాయం సెమినార్‌లో వ్యక్తమయింది విద్యార్థులలో యిద్దరిని సిండికేట్‌కు ఎన్నిక చేయాలనే అభిప్రాయాన్ని సెమినార్ వ్యక్తం చేసింది

బంగ్లాదేశ్‌కు ఐ. రా. స. సభ్యత్వం

సంయుక్త ప్రకటనల్లో భారత్ - బల్గేరియా డిమాండ్

న్యూఢిల్లీ, మార్చి 10

ఐక్యరాజ్యసమితిలో బంగ్లాదేశ్‌ను వెంటనే చేర్చుకోవాలని భారత్-బల్గేరియాలు నేడు డిమాండ్ చేశాయి

బంగ్లాదేశ్ ప్రవేశంలో జాప్యం చేయడానికి ఎదురయిన కారణం లేదని రెండు దేశాలు పేర్కొన్నాయి

బల్గేరియా ప్రధానమంత్రి స్టాంకోటోడొరోవ్ భారతదేశంలో జరిపిన వారం రోజుల పర్యటన ముగింపు సందర్భంగా సంయుక్త ప్రకటనను విడుదలచేస్తూ ఉపఖండంలో సుస్థిరశాంతి పునాదిని వేసేందుకు, రాజీ వాతావరణాన్ని కల్పించేందుకు నిష్పక్షపాతి ఒప్పందాలు గట్టి అవకాశాన్ని కల్పించాయని దృఢాభిప్రాయాన్ని రెండు దేశాలు ప్రకటించాయి ఈ సందర్భంగా భారత దేశంతీసుకున్న చొరవపట్ల బల్గేరియా సంతృప్తిని ప్రకటించింది

భారత్ బల్గేరియాల మధ్య సంబంధాలు రెండు దేశాలకు లాభకరంగా వున్నాయని సంతృప్తిని ప్రకటిస్తూ అన్ని రంగాలలో సహకారాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని పేర్కొనటం జరిగింది.

యంత్రాల నిర్మాణం విద్యుత్ పరిశ్రమలు పారిశ్రమిక ఖనిజ తవ్వకాలు, వ్యవసాయం మొదలయిన రంగాలలో సహకారాన్ని విస్తృత చేసుకునేందుకుగా అపార అవకాశాలను పరిశీలించవలసిందని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీలు గుర్తించారు

భవిష్యత్తులో ఈ రంగంలోసహకారాన్ని విస్తృతం చేసుకునేందుకు వస్తువుల మార్పిడిని, ఆర్థిక సంబంధాలను మరింత విస్తృతపరచుకోవాలని రెండు పక్షాలు అంగీకరించాయి

పశ్చిమాసియాకు సంబంధించి సంపూర్ణకు కారణమైన దానికి అంతే అరబ్ ప్రాంతాలను ఖాళీచేయించి ఆక్రమించుకుని వుండటానికి స్వస్తి చెప్పాలని రెండుదేశాలు కోరాయి

ఐక్యరాజ్యసమితి చేసిన తీర్మానాలను అమలుపరచాలని రెండు దేశాలు కోరాయి

జెనీవా మహాసభ పట్ల హర్షం ప్రకటిస్తూ ఆక్రమిత ప్రాంతాలన్నింటినుండి ఇజ్రాయిలీ ఉపసంహరణకు, పాలస్తీనా ప్రజల న్యాయమైన హక్కుల పునరుద్ధరణకు, సుస్థిరశాంతి స్థాపనకు మహాసభ దోహదం చేస్తుందనే ఆశాభావాన్ని రెండు పక్షాలు ప్రకటించాయి

నిరాయుధీకరణపు సంబంధించి ప్రధాన నిరాయుధీకరణ మహాసభ జరపాలనే ప్రతిపాదనకు తోడ్పాటు ప్రకటించారు

బల్గేరియా పర్యటనకు శ్రీమతి గాంధీ అంగీకారం

బల్గేరియా పర్యటించవలసిందిగా టొడొరోవ్ ఆందచేసిన ఆహ్వానాన్ని శ్రీమతి ఇందిరాగాంధీ అంగీకరించారని సంయుక్త ప్రకటనలో తెలియచేశారు

రెండు దేశాలకు సామరస్యమైన తేదీన శ్రీమతి గాంధీ బల్గేరియాలో పర్యటిస్తారు

టొడొరొవ్ సోఫియా పయనం

బొంబాయి, మార్చి 10

బొంబాయిలో మూడు రోజుల గడిపిన బల్గేరియా ప్రధానమంత్రి స్టాంకో టొడొరొవ్ శ్రీలంక సోవియా టొడొరొవ్‌ను నేడిక్కడ నుండి సోఫియా బయలుదేరి వెళ్ళారు.

విమానాశ్రయంలో మహారాష్ట్ర గవర్నర్ కరిపకలు టొడొరొవ్‌కు వీడ్కోలు పలికారు.

పాంపిడోతో బ్రెజ్నెవ్ చర్చలు

పారిస్, మార్చి 10

ఫ్రాన్స్ అధ్యక్షులు జార్జి పాంపిడోతో చర్చలు జరిపేందుకు సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి లియోనిడ్ బ్రెజ్నెవ్ నేడిక్కడకు వచ్చారని అధికారులు తెలిపింది

బ్రెజ్నెవ్ పెంట విదేశాంగ మంత్రి అండ్రి గ్రోమికో కూడ వున్నారు.

రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికలు

తమిళనాడులో కాంగ్రెస్ సిండికేట్‌ల అవగాహన

మద్రాసు, మార్చి 10

తమిళనాడు శాసనసభలోని రాజ్యసభకు జరుగనున్న ద్వైవార్షిక ఎన్నికలలో కాంగ్రెస్, సిండికేట్‌లు ఒక అవగాహనకు వచ్చాయి

ఇండి పెండెంటు అభ్యర్థిగా పోటీచేస్తున్న మాజీ అడిటర్ జనరల్ శ్రీ యస్. రంగనాథన్‌కు ఉభయ పార్టీలు బలపరుస్తాయని రాష్ట్ర సిండికేట్ అధ్యక్షులు శ్రీ కె. కామరాజ్ తంజావూర్ పత్రికలవారికి చెప్పారు.

రాష్ట్ర శాసనసభలో సంకీర్ణకూటమికి 13 మంది, కాంగ్రెస్‌కు 18 గురు సభ్యులున్నారు

శ్రీ రంగనాథన్‌కు ఇతర ప్రతిపక్షాల మద్దతును పొందేందుకు కూడా చర్చలు జరుగుతున్నాయని శ్రీకామరాజ్ విలేకరులకు చెప్పారు.

ఉభయపార్టీల మధ్య జరిగిన సహకార ఒప్పందంలో జరిగే మున్సిపల్ కమిటీ ఎన్నికలలో కూడా కొనసాగుతుందా? అని ప్రశ్నించగా "ఆ సందర్భం వచ్చినప్పుడు పరిశీలిస్తాము" అని ఆయనన్నారు

నేడిక్కడ సమావేశమైన రాష్ట్ర సిండికేట్ కార్యవర్గం పుదుచ్చేరి, కోయంబత్తూర్ ఎన్నికలను సమీక్షించింది.

ఎ. డి. ఎం. కె. పోటీ

మద్రాసు, మార్చి 10

తమిళనాడు శాసనసభ నియోజకవర్గం నుండి రాజ్యసభకు జరిగే ద్వైవార్షిక ఎన్నికల్లో అభ్యర్థిని పోటీ పెట్టాలని అన్నాడీఎంకె నిర్ణయించింది.

అన్నాడీఎంకె నాయకుడు శ్రీ కె. మనోహరన్ విలేకరులతో మాట్లాడుతూ అభ్యర్థి పేరును రేపు ప్రకటించడం జరుగుతుందన్నారు శాసనసభలో పార్టీకి 113 మంది సభ్యులున్నారు

మొదటిసారి ఓట్ల లెక్కింపులోనే అభ్యర్థి గెలవాలంటే కనీసం 34 ఓట్లు కావాలి తమిళనాడు శాసనసభ నుండి ఆరు రాజ్యసభ స్థానాలను పూర్తిచేయవలసి వుంది.

డి యం కె నాలుగు స్థానాలకు పోటీ చేస్తూ ముస్లిం లీగ్ అభ్యర్థిని ఒక స్థానంలో బలపరుస్తుంది

గ్వాలియర్ వద్ద రైలు ప్రమాదం; 5 గురి మృతి

—44 మందికి గాయాలు

గ్వాలియర్, మార్చి 10

సెంట్రల్ రైల్వేలోని గ్వాలియర్‌కు 140 కిలోమీటర్ల దూరాన ఒక ప్రయాణీకుల రైలు పట్టాలు తప్పినపడిపోవడంవలన గాయపడ్డ ప్రయాణీకులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో 44 మందికి గాయాలు తగిలాయి

నిన్న సిల్లిపుర్ బీరీపూర్ స్టేషన్ మధ్య ఈ ప్రమాదం జరిగింది రైలు బోగీలు రెండు పూర్తిగా ధ్వంసమయ్యాయి

గాయపడినవారిని మొరెనా ఆసుపత్రిలో చేర్చించారు

గాయపడిన వారిలో ప్రత్యేక సాయుధ దళానికు చెందిన ఒకరు కానిస్టేబుల్ వున్నారు

తొలి భారతీయునికి పి హెచ్.డి. డిగ్రీ

న్యూయార్క్ విశ్వ విద్యాలయంచే

న్యూఢిల్లీ, మార్చి 10

ఇరాన్ పథకసంస్థలో ప్రజారోగ్య ప్రాథమిక సేవలకు కాంతి స్థాపన కృషిపై పరిశోధన అనే అంశంపై 600 పేజీల థీసిస్‌ను విదేశాంగమంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి జాస్కరన్ సింగ్ తేజా సమర్పించినందున, న్యూయార్కు విశ్వవిద్యాలయం ఆయనకు పి హెచ్ డి బిరుదు ప్రదానం చేసింది

మొదటి మంది యిప్పటివరకు ఉద్యోగంలోనే వుంటూ విశ్వవిద్యాలయంలో చదవకుండా ఆటువంటి గుర్తింపు పొందిన తొలి భారత విదేశాంగశాఖ ఆఫీసరు శ్రీతేజా ఒక్కరే

బట్టల పింటింగ్‌కు పరికోత్త పద్ధతి

బెంగళూరు, మార్చి 10

బట్టలపింటింగ్‌కు సంబంధించి వ్యయాన్ని గణనీయంగా తగ్గించే నూతన పద్ధతి విధానాన్ని రూపొందించిన స్క్రీన్ ప్రింటర్ ఉన్నాడని అజీజ్ దేశ్కాడ్ తెలియచేశారు

కొత్త ఎర్గోనామిక్ డిజైన్‌ను అన్నివిధాలా [illegible] ముద్రించే అవకాశం వుందని తెలియచేశారు

కనుగొన్న నూతన పద్ధతి విధానాన్ని పత్రికా విలేకరులకు శ్రీ [illegible] నాగరాజ్ (22) ఎరిక్షాప్ పింటింగ్‌కు ఉపయోగించే మెష్ పర్దాల లక్ష రూపాయలు లభ్యమవుతుందని [illegible] 7 పైసలు మాత్రమే [illegible] అన్నారు

ఎటువంటి డిజైన్ గంటకు 3 చదరపు మీటర్ల [illegible] ఇప్పటికీ అయినా ప్రింట్ [illegible] పింటింగ్‌లో ఎక్కువైన [illegible] అక్కడక్కడ [illegible] చేయవచ్చును ఈ రంగ [illegible] పద్ధతి వుంటుంది

[illegible] పింటింగ్‌లో ఒక లోపం వున్నది అది [illegible] ఒకటే రెండు రంగులలో [illegible] అవకాశం వుంటుంది [illegible] రంగులలో [illegible] పింటింగ్ [illegible] చేస్తున్నారని శ్రీ నాగరాజ్ అన్నారు.

అజ్ఞాత నాగాల కాల్పులలో ఇద్దరు పోలీసుల మృతి

కొహిమా, మార్చి 10

ఇక్కడికి 70 కిలోమీటర్ల దూరంలోగల కొంపేసను గ్రామంవద్ద అజ్ఞాత నాగాలు జరిపిన కాల్పులలో యిద్దరు నాగాలాండ్ సాయుధ పోలీసులు మరణించారనిఅధికారవర్గం ఒక్కటికంచిన అధికార వార్తలద్వారా తెలుస్తున్నది

సాయుధ పోలీసులు గస్తీలో వుండగా అజ్ఞాత నాగాలు దాడిజరపారని తెలుస్తున్నది గత బుధవారంనాడు ఈ సంఘటన జరిగింది

మధ్యప్రదేశ్‌లో జంతువులవేటనిషేధం

ఉజ్జయిని, మార్చి 10

ఇంకుపుసు వేటాడటాన్ని మూసివేయాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వం నిషేధించినట్లు అధికారవర్గాలద్వారా తెలుస్తున్నది

బియ్యం తవుడునుండి ఖాద్యతైలం ఉత్పత్తి

ఆధునిక మిల్లింగ్ పద్ధతుల అమలుద్వారా

న్యూఢిల్లీ, మార్చి 10

ధాన్యాన్ని ఆధునిక పద్ధతులపై మిల్లు పట్టడం ద్వారా బియ్యపు తవుడునుండి ఖాద్యతైలాన్ని తీయవచ్చునని ఈ ద్వారా దేశంలో పెరుగుతున్న ఖాద్యతైలాల కొరతను అధిగమించవచ్చునని భావించబడుతోంది

దేశంలో లభించే సుమారు 30 లక్షల టన్నుల బియ్యపు తవుడు నుండి 15 శాతం నూనె తీయవచ్చును అంటే అలా వచ్చే 450 వేల టన్నుల నూనెను వనస్పతి ఉత్పత్తిలో వినియోగించవచ్చు అందులో పరిశ్రమలకు వినియోగించగా నూనె సుమారు 5 వేల టన్నుల మాత్రమే అభిస్తుంది

హార్డ్లు రిఫ్యుషెర్లు సంప్రదాయక రైస్ మిల్లులకు అదునాతన పద్ధతులపై బియ్యం ఆదేశాల్బర్‌రోల్స్ అమర్చవలసిందిగా భారత ప్రభుత్వం భారత ఆహార కార్పొరేషన్ పెద్ద యెత్తున ప్రచారం చేస్తున్నాయి ఆధునిక మిల్లింగ్ పద్ధతులను ప్రవేశపెడితే మామూలుగా మిల్లుపట్టడంవల్ల నష్టపోయే 10 లక్షల టన్నుల బియ్యాన్ని అదా చేసుకోవడమే కాకుండా బియ్యం తైలం తీయడానికి వినియోగించే బియ్యపు తవుడు కూడా లభిస్తుంది

కేరళ ముస్లిమ్‌లీగ్ కార్యవర్గ సమావేశం

ముగింపు

కోజికోడ్, మార్చి 10

పది గంటలపాటు ఇక్కడ జరిగిన కేరళ ముస్లిమ్‌లీగ్ కార్యవర్గ సమావేశం ఒక తీర్మానాన్ని ఆమోదించిన అనంతరం నేడుదయం ముగిసింది

ఏకగ్రీవంగా ఆమోదింపబడిన ఈ తీర్మానం రేపు జరిగే పార్టీ జనరల్‌కౌన్సిల్ ఆమోదానికై వుంచబడుతుందని ముస్లిమ్‌లీగ్ ప్రధాన కార్యదర్శి శ్రీ మహమ్మద్ కోయా పత్రికలవారికి చెప్పారు ఈ తీర్మానాన్ని సవరించే అధికారం పార్టీ జనరల్‌కౌన్సిల్‌కు వుంది

తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదింపబడటం వల్ల అయన సంతోషాన్ని వ్యక్తంచేశారు

పార్టీలో ప్రాంతీయ తగాదాలకు తీర్మానంలో ఏదైనా ఎత్తిపొడుపు వుందా అన్న ప్రశ్నకు సమాధానమిచ్చేందుకు ఆయన నిరాకరించారు

ఈ తీర్మానంవల్ల ఐక్యసంఘపు ప్రభుత్వానికి ప్రమాదం వీలా లేకుండాలని అని ప్రశ్నించగా రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశం ముగిసేవరకు అలా చెప్పేదేమీలేదని ఆయనన్నారు

కేరళలోని ఆత్మసభలు జరిగే ఎన్నికలలో పార్టీ అభ్యర్థిని నిర్ణయించే అధికారాన్ని అఖిలభారత ముస్లింలీగ్ అధ్యక్షులు శ్రీ ఇబ్రహీం సులేమాన్ సేఠ్ రాష్ట్ర ముస్లిమ్‌లీగ్ అధ్యక్షులు శ్రీ తంగల్ ఇవ్వడం జరిగిందని వార్తా వర్గాలు తెలిపాయి.

జిలాలవారి జనాభా లెక్కల పుస్తకాలు

హైదరాబాద్, మార్చి 10

1971 జనాభా లెక్కల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలవారి జనాభా లెక్కలను తెలియచేసే పుస్తకాలను ప్రచురించింది

ప్రతి జిల్లాకు విడివిడిగా పుస్తకం వుంటుంది గ్రామస్థాయివరకు జనాభాలెక్కలే గాక విద్య, వైద్య మొదలయిన వాటికి సంబంధించిన వివరాలు కూడా వుంటాయి.

కడప వర్షిమగోదావరి కరీంనగర్ గుంటూరు, నిజామాబాద్, మెదక్ చిత్తూర్ ఒంగోలు వరంగల్, కృష్ణా కర్నూలు జిల్లాలకుసంబంధించిన పుస్తకాలయినప్పటికే వెలువడ్డాయి మిగతా జిల్లాల పుస్తకాలు యాంత్రీకరణ స్థాయిలో వున్నాయి

మేధావుల వలసపై ఆధారపడే అమెరికా

వాల్డీమ్ నివేదికలో వెల్లడి

దరాస మార్చి 10

వర్తమాన దేశాలనుండి వలసవచ్చే డాక్టర్లు నర్సులు లేనిపక్షంలో అమెరికా బ్రిటన్‌లలో అనేక ఆస్పత్రులు మూతపడిపోతాయని బ్రాస ప్రధాన కార్యదర్శి కర్టు వాల్డీమ్ తెలియచేశారు

మేధావులవలసలపై ఒక నివేదికను సమర్పిస్తూ అమెరికా బ్రిటన్ కెనడాలు వర్తమానదేశాలనుండి ప్రతిసంవత్సరం కొట్లరూపాయల విలువచేసే "అపూర్వ మైన వైద్యజ్ఞానాన్ని పొందుతున్నాయని వాల్డీమ్ పేర్కొన్నారు

శిక్షణను ఎటువంటి డబ్బు చెల్లించకుండానే ముఖ్యమైన వైద్య రంగంలో మేధావులను యీ దేశాలు పొందుతున్నాయని ఆయన వివరించారు

అమెరికాలో ఒక నివేదికపై కిడ్నీ యుద్ధేయకు రు 3ం లక్షల వ్యయమవుతుంది 1972 లో దాదాపు 7 వేల మంది నిరోధ ఎజిసియన్లకు అమమతిస్వరం జరిగింది నిరోధ ఎజిసియన్లు రాని వక్షంలో అమెరికాలో డాక్టర్లను తయారు చేసేందుకు రు. 28 వేల కోట్లు కావాల్సి వుంటుంది.

మేధావుల వలస నిరోధించేందుకు కొన్ని మార్గదర్శకత్వ సూత్రాలు రూపొందించాలని డాక్టర్ వాల్డీమ్ సూచించారు వలస వెళ్ళటాన్ని వర్తమాన దేశాలు నిరోధించడం నిరోధాలలోనే నిజ నిందాలని భావించే జాతీయులపై నమ్మకం పెంచడం సరవరాచే స్తున్నసుశిక్షితులైన వ్యక్తులకి ప్రతిభావిస్తృతి చెందిన దేశాలు ప్రోత్సాహం చెల్లించాలి

జనరల్ అసెంబ్లీ ఆర్థికపై కొంత యింది నిపుణుల ఏహామంతో డాక్టర్ వాల్డీమ్ నివేదికను రూపొందించడం జరిగింది ఉద్యోగాలకు సాంకేతిక శిక్షణ అభివృద్ధిపై బ్రాస కమిటీ ఎదుట సమావేశంలో నివేదికపై చర్చ జరుగుతుంది.

పెంటగన్ నిర్ణయంపట్ల అమెరికా ప్రజల నిరసన

డిగోగార్షియా సమస్యపై

వాషింగ్టన్, మార్చి 10

డిగోగార్షియా దీవిలో సైనిక స్థావర విస్తరణకు పెంటగన్ తీసుకున్న నిర్ణయం పట్ల అమెరికా ప్రజలు తీవ్రవిరసన వ్యక్తం చేస్తున్నారు

అమెరికా ప్రభుత్వం దర్యాప్తుచేయాలంటూ వార్తా పత్రికలకు అసంఖ్యాకంగా [illegible] వస్తున్నాయి

పెంటగన్ తర్వాత ఆయుధ పోటీ కొనసాగింపు తప్ప మరేమీ కాదంటూ అమెరికన్ యూనివర్శిటీ ప్రొఫెసర్ హెన్రీ రానిన్ లేఖను ఇటీవల వాషింగ్టన్ పోస్ట్ ప్రచురించిందని టాస్ తెలిపింది

పెన్సిల్వేనియాలో సైనిక విస్తరణ కార్యకలాపాలు తగ్గిస్తున్నామంటూ ఒకవైపు అధికార్లు ప్రచారం చేస్తూనే ఆ ప్రాంతంలో ఇలా సైనిక స్థావర కార్యకలాపాలను విస్తరించడం దారుణంగా వున్నదని ఆ ప్రొఫెసర్ అమెరికా ప్రజలను అండించారు

మూడో అంశాలపై సెనెట్ కమిటీ హెచ్చరిక

అమెరికాపై మూడో అంశాలను అంటే దేశాలు ప్రస్తుతానికి ఎత్తివేసినా అని తిరిగి ఎన్నడైనా అంశాలను ఎత్తివేయవచ్చునని సెనెట్ విదేశ సంబంధాల కమిటీ తన నివేదికలో హెచ్చరించారు

కమిటీ చైర్మన్ ఇటీవలం అంటే జిల్లా వర్తించారు

విశాలాంధ్ర

1974 మార్చి 11 సోమవారం

లూయీ కార్వలాన్

"క్రమ్యూనిస్టు సిద్ధాంతం అజేయమైనది దానిని నాశనం చేయడం అసాధ్యం"

"ఈ గాఢాంధకార సొరంగం నుండి బయటపడడం స్వాతంత్ర్యాన్ని మనః ప్రతిష్ఠిస్తాం అన్న విశ్వాసం నాకుంది"

'మృత్యుద్వీపం' డాజన్‌లో కారాగార వాసంలో ఉన్న చిలీ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి లూయీ కార్వలాన్ అన్న మాటలివి

అలెండీ ప్లవ ప్రభుత్వాన్ని ఫాసిస్టు కిరాతకులు కూలద్రోసి దాదాపు ఆరునెలయింది అన్ని రాజకీయ పార్టీలను నిషేధించారు పార్లమెంటునురద్దుచేశారు పత్రికాస్వాతంత్ర్యాన్ని కాలరాశారు కమ్యూనిస్టులు, సోషలిస్టులు, క్రిస్టియన్ డెమోక్రాట్స్, రచయితలు, మేధావులును దాదాపు 30 000 మందిని ఉచకోత కోశారు అనుమానితులుగా ఎంచబడిన వేలాది మంది అమాయకులు జైళ్ళలో మగ్గుతున్నారు లూయీ కార్వలాన్ ఖైదీతర 50 మంది సుప్రసిద్ధ నాయకులు మెగెల్లన్ జలసంధిలోని డాజన్ ద్వీపంలో మృత్యుగహ్వరంలో జీవిస్తున్నారు

ప్రతిఫాసిస్టు ప్రతి అభివృద్ధినిరోధకుడు ప్రజాస్వామ్య సంరక్షణపేరుతో కమ్యూనిజంపై దాడి ప్రారంభించుతాడు చివరకు నామమాత్ర ప్రజాస్వామ్యాన్ని సైతం నిలుపెత్తు గొయ్యితీసి పాతిపెట్టుతాడు ఇటలీ, జర్మనీ, స్పెయిన్, పోర్చుగల్, గ్రీసు బ్రెజిల్ లాంటి దేశాల చారిత్రకానుభవాలు చాటిచెప్పుతున్న వాస్తవమిదే కమ్యూనిజం వ్యతిరేకత అంతిమంగా పచ్చి అభివృద్ధినిరోధకతకు దారితీస్తుంది

ప్రజాస్వామ్య సంరక్షణపేరుతో జనరల్ పినోషెట్ అలెండీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సైనిక కుట్ర చేసినపుడు చిలీలోను, విదేశాలలోను ప్రజాస్వామ్యంలో విశ్వాసం ఉన్న కొందరు కుట్ర వ్యభావాన్ని గ్రహించటంలో చేసిన పొరపాటుకు ప్రధానంగానైనా గుర్తించి చింతించటం చిత్తశుద్ధికి తార్కాణంగానే భావించాలి కమ్యూనిజం, ప్రజాస్వామ్యాల మధ్య లేని వైరుధ్యాన్ని ఉందని భావించినందువల్ల లేదా కొన్నిదురభిప్రాయాలకు లోనైనందునో ఇటి పొరపాట్లు ఒక్కొక్కవారి తీవ్ర మేయివని తరుగుతూటాయి బూర్జువా ప్రజాస్వామ్యంకంటే పోషలిస్టు ప్రజాస్వామ్యం ఉన్నతమయినదనే కమ్యూనిస్టుల భావన

కుట్రకు ముందు చిలీలోకెల్లా పెద్ద పార్టీ ప్రతిపక్ష పార్టీ అయిన క్రిస్టియన్ డెమోక్రటిక్ పార్టీ అధ్యక్షుడు పెట్రిసియో అల్వాన్ ఆమధ్య చిలీ సైనికాధికారికి ఒక లేఖ వ్రాసినట్లు "న్యూయార్క్ టైమ్స్" పత్రిక తెలుపుతున్నది చిలీలో నేడు నాగుతున్న క్రూర దమనకాండను ఖండిస్తూ పార్టీలను నిషేధించటాన్ని విమర్శించుతూ, సైనిక మురా పాలనలో ప్రజలకు పస్తులు గుత్తాధిపతులకు అపార లాభాలు కల్గించే విధానాలను గర్హిస్తూన్నట్లు దీని సారాంశంగా ఆ పత్రిక తెలుపుతున్నది ఇది ఎంత వాస్తవం అనేది అటుంచి క్రిస్టియన్ డెమోక్రటిక్ పార్టీలో రెండు ధోరణులు గతంనుండే ఉన్నవి. సైనిక కుట్రను ఒక వర్గం ఆనాడు బాహాటంగానే బలపరిచింది కుట్ర రోజులలోను, కుట్ర అనంతరం సాగిన ఫాసిస్టు హత్యాకాండకు ఆ పార్టీకి చెందిన ప్రముఖ నాయకులు సైతం బలికాక తప్పలేదు వీటన్నిటి పర్యవసానంగా క్రిస్టియన్ డెమోక్రటిక్ పార్టీ ఇప్పుడు రెండుగా చీలిందని "న్యూయార్క్ టైమ్స్" పత్రిక చెప్పుతున్న కథనం నిజమే కావచ్చు

జనరల్ పినోషెట్ నిరంకుశత్వ విధానాలకు చిలీ దేశంలోనే కాక ప్రపంచమంతటా తీవ్ర నిరసన అసమ్మతి ప్రదర్శనలు, జరగడం అగ్రహోద్రేకాలు వ్యక్తంకావటంతో లూయీ కార్వలాన్, తదితర ప్రముఖుల ప్రాణాలను ఇప్పటివరకూ కాపాడటం జరిగింది. ఎట్టి విచారణ లేకుండా నేమానవ నివాసయోగ్యంకాని ద్వీపంలో ఎముకలుకొరికే చలిలో గుప్పెడు మెతుకులతో కారాగార జీవితాన్ని అనుభవిస్తున్న కార్వలాన్‌ను ఆమధ్యన డాజన్ నిర్బంధశిబిరంలో బ్రెజిల్ పాత్రికేయుడు కలుసుకొని ఇంటర్వ్యూ చేశాడు కార్వలాన్ నిర్బంధించబడిన తరువాత బయట ప్రపంచం వ్యక్తితో సంభాషించడం ఇదే మొదటిసారి ఒక పాత్రికేయునికి ఇంటర్వ్యూ చేసే ఇట్టి అవకాశం సైనికముఠా కల్పించటం అంతర్జాతీయ సంఘీభావ ఉద్యమానికివ్వడం దేహంగా విజయంగానే భావించాలి

తన కొరకు, తనసహచరుల కొరకు అంతర్జాతీయ సంఘీభావ ఉద్యమం పెద్దఎత్తున నిర్వహించబడుతున్నదని ఆ పాత్రికేయుడు తెలుపగా కామ్రేడ్ కార్వలాన్ "హింసించబడుతున్న వారికి కమ్యూనిస్టులు అంతర్జాతీయ సంఘీభావం తెలపటం సాంప్రదాయకంగా వస్తున్నదే"

"నన్ను గురించి నేను ఎన్నడూ భయపడలేదు జీవితాన్ని నేను ప్రేమిస్తాను కాని మానవజీవి లక్ష్యం కొరకు ప్రాణత్యాగంచేయటానికి నేను వెనుకాడను భయపడను"

చిలీ దేశభక్తుడు, ఉత్తమశ్రేణి కమ్యూనిస్టు కార్వలన్ యీ మాటలు ప్రతి కమ్యూనిస్టు హృదయంలో ఎప్పుడు మారుమ్రోగుతూనే ఉంటాయి

మీతో మేం ఉన్నాం కామ్రేడ్ కార్వలాన్,!

రైతుల ఘెరావ్‌పట్టు
ఎరువుల సరఫరా

నర్సారావుపేట మార్చి 9

ఈ రోజు నర్సారావుపేట మార్కెట్ యార్డువద్ద తెనాలి పొట్టిపాలెం అనగాని పాలెం గ్రామాలకు చెందిన సుమారు 300 మంది రైతులు అధికారులకు డిమాండ్ చేశారు. ప్రజాసంఘాల నాయకులు సూచనలు చేశారు, ఎరువులు సరఫరా చేస్తున్నప్పటికీ రైతులకు సక్రమంగా అందించడం లేదని విరాకరించిన కారణంగా ఆందోళన రైతులు 2 గంటల సేపు పెద్దగా ఆందోళన

ఎకరానికి రెండు బస్తాలకు రైతులకిచ్చేందుకు అంగీకరించినందున రైతులు ఘెరావును విరమించారు

నకరికల్లు దీర్ఘ దగ్గరవున్న 100 బస్తాల ఎరువు రైతులకు ఎంతమందికి అంగీకరించారు అనేదానికి సంబంధించి ఘర్షణ జరిగింది

రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి పత్రికా విలేకరులకు గోష్ఠిలో ఈ ఎరువును తెలియజేశారు

హరిజనులకు గిరిజనులకు యింత వరకు నిర్మించిన గృహాలకు వాటు తిరిగి చెలించవలసిన రుణాలను చెల్లించక పోవటంతో యీ నిర్మాణాలను తీసుకున్నవన్నాడు గృహనిర్మాణాలకు సంబంధించి చేసిన విధులతో యాల్ ఐ సి కి చెల్లించవలసిన రుణాలను తీర్చుతున్నామన్నారు,

హరిజన గిరిజనులకు యిళ్ళ స్థలాలను మంజూరు చేయటం రాష్ట్ర ప్రభుత్వం కొనసాగిస్తుందని ఆయన వెల్లడించారు

ప్రభుత్వ స్థలాలను, సూపర్‌పాలిటీ స్థలాలను ఆక్రమించుకొని బాలకాలం నుండి కాపురం వుంటున్న వారికి త్వరలో పట్టాలు వచ్చేలా చూడగలమన్నారు పట్టణాలలో అల్పాదాయవర్గాలకు విక్రయిస్తున్న ప్రదేశాలలో కనీస సౌకర్యాలు లేవని ఆయన అంగీకరించారు కనీస సౌకర్యాలు కల్గించటానికి కృషి చేయగలమన్నారు.

దాస్కరరావుపేటలో పలు అంతస్తుల భవనాన్ని నిర్మించే పథకం గూర్చి తమకు తెలియదని, యీ విషయాన్ని శాసనసభలో పరిశీలించగలమని ఒక విశేషకర అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

మురికివాడల అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్‌లో ఐదవ ప్రణాళిక కాలంలో రూ 5 కోట్లు అప్పుపెట్టనున్నట్లు ఆయన వెల్లడించారు

స్టూవర్ట్‌పురం

స్టూవర్ట్‌పురంలో నివసిస్తున్న 208 మంది ఎరుకల కుటుంబాలవారి అభివృద్ధికై ఒక పథకాన్ని అమలుపరచనున్నట్లు ఆయన వెల్లడించారు

ఈ పథకం క్రింద రొంపేరు (డెయిన్ పోశంలోకుకు చెందిన 140 ఎకరాలను యిప్పటికే కేటాయించారున్నారు భూమిని పాగుచేసుకొనటానికి రు 10వేలు మంజూరు

హరిజన కాలనీల నిర్మాణానికి స్వస్తి
శ్రీ భాట్టం శ్రీరామమూర్తి వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ మార్చి 9

హరిజన యితర పేదకుటుంబాలకు గృహాలు నిర్మించి ఇవ్వడానికి ఉద్దేశించిన నిధులతో గృహాలు నిర్మించి ఇవ్వడానికి ఆంధ్ర ప్రభుత్వం నిర్ణయించింది

రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి పత్రికా విలేకరులకు గోష్ఠిలో యీ ఎత్తును తెలియజేశారు

హరిజనులకు గిరిజనులకు యింత వరకు నిర్మించిన గృహాలకు వాటు తిరిగి చెలించవలసిన రుణాలను చెల్లించక పోవటంతో యీ నిర్మాణాలను తీసుకున్నామన్నారు గృహనిర్మాణాలకు సంబంధించి చేసిన విధులతో యాల్ ఐ సి కి చెల్లించవలసిన రుణాలను తీర్చుతున్నామన్నారు,

హరిజన గిరిజనులకు యిళ్ళ స్థలాలను మంజూరు చేయటం రాష్ట్ర ప్రభుత్వం కొనసాగిస్తుందని ఆయన వెల్లడించారు

ప్రభుత్వ స్థలాలను, మునిసిపాలిటీ స్థలాలను ఆక్రమించుకొని బాలకాలం నుండి కాపురం వుంటున్న వారికి త్వరలో పట్టాలు వచ్చేలా చూడగలమన్నారు పట్టణాలలో అల్పాదాయవర్గాలకు విక్రయిస్తున్న ప్రదేశాలలో కనీస సౌకర్యాలు లేవని ఆయన అంగీకరించారు కనీస సౌకర్యాలు కల్గించటానికి కృషి చేయగలమన్నారు.

దాస్కరరావుపేటలో పలు అంతస్తుల భవనాన్ని నిర్మించే పథకం గూర్చి తమకు తెలియదని, యీ విషయాన్ని శాసనసభలో పరిశీలించగలమని ఒక విశేషకర అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

మురికివాడల అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్‌లో ఐదవ ప్రణాళిక కాలంలో రూ 5 కోట్లు అప్పుపెట్టనున్నట్లు ఆయన వెల్లడించారు

ముఖ్యమంత్రికి మెమొరాండం
ఉర్దూపై యువజన కార్యాచరణసమితి సభ్యులచే

హైదరాబాదు మార్చి 9

ఉర్దూపై యువజన కార్యాచరణ సమితి నేడు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుకు కలుసుకొని ఒక మెమొరాండాన్ని సమర్పించింది

ఉర్దూ అధికార భాషగా కొనసాగుతున్న ప్రాంతాలను ప్రభుత్వం గజెట్‌లో ప్రకటించాలని మెమొరాండం సూచించింది

ఉర్దూ అధికార భాషగా కొనసాగుతున్న ప్రాంతాలలో ఉర్దూ బోధనా భాషగా ఉన్న డిగ్రీ కళాశాలలను కనీసం నాలుగింటిని స్థాపించాలనీ డి ఎస్ ఐ ఆఫీసులో ఉర్దూ విభాగం ఏర్పాటుచేయాలనీ వారు డిమాండ్ చేశారు

సమస్యను పరిశీలించడానికిగాను శాసన సభ్యులు, విధాన పరిషత్తు సభ్యులు ఉర్దూ సంస్థల అధికార్లు ప్రతినిధులతో ఒక సమావేశాన్ని ముఖ్యమంత్రి ఏర్పాటు చేయాలని వారు ఎత్తి చేశారు

ఉర్దూను ప్రోత్సహించడానికి అన్ని తర్కలను తీసుకోవడం జరుగుతుందని ముఖ్యమంత్రి హామీ యిచ్చారు.

జూనియర్ డాక్టర్స్‌కు సంఘీభావం

విజయవాడ, మార్చి 9

సమ్మె చేస్తున్న జూనియర్ డాక్టర్లకు సామూహికగా సంఘీభావం ప్రకటించాలని ఆంధ్ర సివిల్ అసిస్టెంట్ సర్జన్స్ అసోసియేషన్ తన సభ్యులను పిలుపు ఆదేశించింది

నేడిక్కడ జరిగిన అసాధారణ కేంద్ర కార్యవర్గ సమావేశం నిర్ణయాలను అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టరు యన్ రుద్రేశ్వరరెడ్డి డాక్టరు పి సుబ్రహ్మణ్యరావులు పత్రికా విలేకరులకు తెలియజేశారు.

"పాలసీదార్ల బోనస్ పెంచాలి"

విజయవాడ, మార్చి 9

పాలసీదార్లకు ఇస్తున్న బోనసను జీవితబీమాసంస్థ పెంచాలని శ్రీ కాత్త మాధవరావు పాలసీదార్ల పేరా కేంద్రపు 9 వ వార్షికోత్సవంలో ప్రసంగించిన సందర్భంగా విజ్ఞప్తి చేశారు

శ్రీ కె యస్ రాజా అధ్యక్షతన జరిగిన యీ సభలో బొంబాయికి చెందిన చీఫ్ రెవెన్యూ మెంబర్ అసోసియేషన్ శ్రీ పి యు. ఓజా మరియు సంస్థ సీనియర్ డివిజనల్ మానేజర్ శ్రీ యస్ టి రాజు, శ్రీయుతులు టి వి యస్ జనకిరావు కొత్తపల్లి శేషగిరిరావు పెనమకూరి శేషగిరావు తుర్లపాటి కుటుంబరావు కంతర్ల అప్పారావు ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ మాదవరావు శేషగిరి వ్యాపార దృష్టితో గాక సాధారణ పాలసీదార్ల సంక్షేమంతోపాటు సంస్థ పేర చేస్తున్నారని వక్తలు ప్రశంసించారు

ఈ సందర్భంగా రు 9 లక్షల ప్రీమియమును శ్రీ రాజాకు అందజేసిన శ్రీ మాదవరావు సంవత్సరానికి రు 10 లక్షల రూపాయలను ప్రీమియమ్‌ల ద్వారా తాను సేకరిస్తున్నట్లు వెల్లడించారు

స్టూవర్ట్‌పురం ఎరుకలకు అభివృద్ధికి రు 500 చొప్పున, ప్రెస్టిజ్ భవనానికి ఆవలవీడుపాను శ్రీ మాదవరావు యీ సందర్భంగా అందజేశారు

పేమికుల ఆత్మహత్య

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ మార్చి 9

వేరే కులాలకుచెందిన యువతీ యువకులు తమ వివాహానికి పెద్దలు అంగీకరించలేదన్న నిస్పృహతో ఆత్మహత్య చేసుకున్న విచారకర సంఘటన వెలుగులోకొచ్చింది

గొడవర్రు మండలం 10 సంవత్సరాల శ్రీ కర్రంగి వంకటేశ్వరరావు బ్రాహ్మణ కులానికి చెందిన 18 సంవత్సరాల బుటుకూరి గిరిజా మనోహరి యీ ఆత్మహత్యకు పాల్పడ్డారు కొండపల్లి విలాప్రపై నేడు మృతదేహాలు కనుగొన్నారు

విజయవాడ ముత్యాలంపాడులో వీరి గృహాలు ఒకదానికి ఎదురుగా పరోక్షంగా వున్నవి

స్థానిక కళాశాలలో చదువుకున్న వెంకటేశ్వరరావు, స్థానిక హైస్కూలులో చదువుకున్న గిరిజాకుమారిలు గాఢంగా ప్రేమించుకున్నారని పోలీసు అధికారి ప్రేమలేఖలవలన తెలుస్తున్నది కాను బ్రాహ్మణకులందానికిచెందిన యువతిని చేసుకొనటానికి నిర్ణయించుకున్నానని వెంకటేశ్వరరావు తమతల్లికి ఫిబ్రవరిలో తెలియజేశాడని, అయితే ఆ తల్లి యందుకు అంగీకరించలేదని తెలియచేస్తున్నది

ఫిబ్రవరి 27 వ తేదీన గిరిజా మనోహరి హైస్కూలుకని టి వి ఎస్ కారియర్ తీసుకొని బయలుదేరి వెళ్ళింది రోజూ తీసుకునివెళ్ళే బోజనంకన్నా ఎక్కువ బోజనం తీసుకువెళ్ళింది. ఆ తర్వాత మరి కన్పించలేదు అదేరోజున ప్రేమికులు కొండపల్లి విల్లాపైకి వెళ్ళటాన్ని అదివరి కొట్టివున్నట్లు కంటాక్టర్లు చూశారు కర్రలు కొట్టే ఒక వ్యక్తి వెంకటేశ్వరరావు గిరిజా మనోహరి మృతదేహాలు నీళ్ళ పాయంత్రం చూశాడు.

ఇరువురి మృతదేహాలు ప్రక్కన ఎండిన కర్ర వున్నది. ఎత్తైన పైకి వున్న పుస్తకాలు టిఫిన్ కారియర్లు వున్నాయి మృతదేహాలు ఖుళ్ళిలోపలంతో ప్రభుత్వ హాస్పిటల్ కార్డర్లు విల్లాపైకి వెళ్ళి శవపరీక్ష చేశారు ఇరువురు ఆత్మహత్యకు పాల్పడ్డారని భావించబడుతున్నది

కొండపల్లి యస్ ఐ శ్రీ డి సుబ్బారావు దర్యాప్తు చేస్తున్నారు

పంజాబ్‌లో బస్సుల జాతీయకరణకుస్వస్తి?
మంత్రుల స్థాయిలో పెద్దఎత్తున కుట్ర

(మా ప్రత్యేక విలేకరి)

చండీగఢ్ మార్చి 10

పంజాబ్‌లో కొనసాగుతున్న జాతీయం చేయబడిన బస్సులను తిరిగి ప్రైవేట్ కంపెనీలకు దాదాపు చేసేందుకు పెద్దఎత్తున కుట్ర జరుగుతోంది

పంజాబ్ రవాణామంత్రి స్వయంగా ఈకుట్రలో పాల్గొంటున్నట్లు తెలియవచ్చింది

భవిష్యత్తులో జాతీయం చేయడానికి ఉద్దేశించిన అనేక దూరప్రాంతం రూట్లను ప్రైవేట్ రవాణాదార్లకు అప్పగించడానికి ప్రభుత్వం ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు తెలియవచ్చింది

ప్రభుత్వం కొనసాగిస్తున్న ఈ తర్జనను ఇటీవల కానవచ్చిన చేసిన ప్రకటనలు విమర్శలకు రవాణా మంత్రి ఎమ్ దానమిస్తూ పైన్లు విడిభాగాల కొరతవల 178 బస్సులు షెడ్డులో నిలిచిపోయాయని చెప్పారు

రోడ్డు సమీకరణపై పరిశీలనకు రవాణా మంత్రి ఇటీవల ఒక కమిటీని నియమించారు

కొన్ని బస్సుమార్గాలను ప్రైవేట్ యజమానులకు యివ్వడమే సమంజసంగా వుంటుందనివిచేదికలో తెలపవలసిందిగా మంత్రిగారు ఆ కమిటీని ముందే ఆదేశించినట్లు కూడా తెలియవచ్చింది

మంత్రిగారి ఆదేశం ప్రకారం ఆ కమిటీ తన నివేదికలో ఆ ముఖ్య అనగా నె ప్రభుత్వం అనేక బస్సు రూట్లను ప్రైవేట్ యజమానులకు దారాదత్తం చేస్తుందని అనుమానిస్తున్నారు

సత్యపాల్ డాంగ్ విమర్శ

కమ్యూనిస్టుపక్ష నాయకులు శ్రీ సత్యపాల్ డాంగ్ ఇటీవల కానవచ్చారు ప్రసంగిస్తూ ప్రైవేట్ యజమానులకు కానవిచ్చిన బస్సులను ప్రభుత్వం పిడిభాగాలు దొరికితే ప్రభుత్వానికి ఎందుకు దొరకడంలేదని సూటిగా ప్రశ్నించారు. ప్రభుత్వం చెప్పే ఈ కట్టుకథలో నా స్తవంలేదని కాలకవార్తలో ప్రైవేట్ యజమాన్య లాభి దాలా ఇలాంగా నడిచేస్తున్నదని ఆయన విశదంగా విమర్శించారు,

పంజాబ్ రవాణా కార్మికులు ప్రభుత్వం చేస్తున్న ఈ కుట్రను వమిరేట్టి ప్రభుత్వ తర్జనను వ్యతిరేకంగా అప్పుడే ఉద్యమం ప్రారంభించారు.

రాష్ట్రంలోని మొత్తం రవాణా వ్యవస్థను జాతీయం చేయాలని డిమాండ్ చేస్తూ వారు ఆందోళన ప్రారంభించారు.

శ్రీ కామరాజ్‌తో శ్రీ సుబ్రహ్మణ్యం చర్చలు

మద్రాసు మార్చి 9

సిండికేటునాయకులు శ్రీ కామరాజ్‌తో కేంద్ర పారిశ్రామికాభివృద్ధి మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నెరిక్కడ 4 గంటల పాటు చర్చలు జరిపారు

కోయంబత్తూరు ఉపఎన్నికలు పదుచ్చేరి పార్లమెంట్ ఎన్నికల పరిణామాలను గురించి వారు సమీక్షించారు

రాజ్యసభకు జరుగనున్న ద్వైవార్షిక ఎన్నికలలో ఉమ్మడి వ్యక్తిని పోటీలోకి ఎవరూ కూడా వారు తర్జించినట్లు కాంగ్రెసు వర్గాలు తెలిపాయి

రెండు కాంగ్రెసు పార్టీలకు 19 ఓట్లు ఉన్నాయి రాజ్యసభకు మొదటి లెక్కింపులో ఎన్నిక కావాలంటే 34 ఓట్లు అవసరం.

గుజరాత్ ప్రజలకు గవర్నర్ విజ్ఞప్తి

అహ్మదాబాద్ మార్చి 9

రాష్ట్రంలో శాంతిని మామూలు పరిస్థితిని నెలకొల్పడంలో సహకరించవలసిందిగా గుజరాత్ గవర్నర్ శ్రీ కె కె విశ్వనాథన్ నేడు రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు

రాష్ట్రంలో రాష్ట్రపతిపాలన నెల రోజులు పూర్తి అయిన సందర్భంగా అహ్మదాబాద్ ఆకాశవాణి కేంద్రం నుంచి రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు

శాంతి భద్రతలను నెలకొల్పేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న వివిధ తర్జనను ఆయన వివరించారు

ఆక్రమణగా విద్య చేయడాన్ని, బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టేందుకు సమర్థవంతమైన తర్జనలు తీసుకోబడుతున్నాయి ఆక్రమ విద్యాదానాలు బ్లాక్‌మార్కెట్ల వల్ల కలిగిన వ్యవహరించడం జరుగుతుంది అని ఆయన అన్నారు

రెండు నెలలనుంచి తరగతులకు హాజరు కాని విద్యార్థుల భవిష్యత్తువల్ల ఆయన ఆందోళన వెలిబుచ్చారు

